# నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT

# ములుగు
## జయశంకర్ భూపాలపల్లి

శుక్రవారం 24 నవంబర్ 2023 | MULUGU JAYASHANKAR BHUPALPALLY | పేజీలు : 12
FRIDAY, NOVEMBER 24, 2023 | | PAGES




భూపాలపల్లిలో సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, ఎమ్మెల్సీ సారయ్య

# ములుగు, భూపాలపల్లికి జననేత

### నేడు రెండు నియోజకవర్గాల్లో ప్రజా ఆశీర్వాద సభలు

### హాజరుకానున్న బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్

- సభా స్థలాలను పరిశీలించిన ఎమ్మెల్యే గండ్ర, ఎమ్మెల్సీలు పోచంపల్లి, సారయ్య
- భద్రత కట్టుదిట్టం చేసిన పోలీసులు
- పకడ్బందీగా పార్కింగ్ స్థలాలు
- లక్షలాదిగా తరలిరానున్న ప్రజలు, అభిమానులు, బీఆర్ఎస్ శ్రేణులు
- గులాబీమయమైన రెండు నియోజకవర్గాలు

12



బీఆర్ఎస్ అధినేత.. సీఎం కేసీఆర్ నేడు ములుగు, భూపాలపల్లి నియోజకవర్గాల ప్రజా ఆశీర్వాద సభలకు హాజరుకానున్నారు. శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు ములుగులోని తంగేడు మైదానంలో అభ్యర్థి బడే నాగజ్యోతి ఆధ్వర్యంలో, సాయంత్రం 4 గంటలకు బీఆర్ఎస్ జయశంకర్ జిల్లా కార్యాలయం వెనుక అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే సభల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ పాల్గొననున్నారు. ఆయాచోట్ల హెలీప్యాడ్, సభావేదికల ఏర్పాట్లను బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు గండ్ర జ్యోతి, కాకులమర్రి లక్ష్మీనర్సింహారావుతో కలిసి ఎమ్మెల్యే గండ్ర, ఎమ్మెల్సీలు పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, బస్వరాజు సారయ్య, ములుగు, భూపాలపల్లి ఎస్పీలు గౌష్‌ఆలం, కిరణ్‌ప్రభాకర్ ఖారె గురువారం పరిశీలించారు. ప్రతి మండలం నుంచి సుమారు 10 వేలకు తగ్గకుండా జన సమీకరణ చేస్తున్నారు. రెండు నియోజకవర్గాల్లో రెండు లక్షల మంది హాజరుకానున్న నేపథ్యంలో ఎక్కడా ఇబ్బందులు రాకుండా కట్టుదిట్టమైన భద్రతతో పాటు వసతులు కల్పించారు. కేసీఆర్ రాక నేపథ్యంలో ఫ్లెక్సీలు, బీఆర్ఎస్ తోరణాలతో జిల్లా కేంద్రాలు గులాబీ మయమయ్యాయి.

*- ములుగు/ జయశంకర్ భూపాలపల్లి, నవంబర్ 23 (నమస్తే తెలంగాణ)*



కాటారం మండలం కొత్తపల్లిలో మాట్లాడుతున్న మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధు

# సీఎం కేసీఆర్‌తోనే ప్రగతి పరుగులు

- కాంగ్రెస్‌కు ఓటేస్తే ఏం జరిగిందో ఆలోచన చేయండి
- పదవి లేకపోయినా ఈ ఐదేళ్లు మీతోనే ఉన్నా..
- బీసీ బిడ్డగా నాకు ఎమ్మెల్యేగా అవకాశమివ్వండి
- బీఆర్ఎస్ మంథని అభ్యర్థి పుట్ట మధూకర్
- కాటారం మండలంలో ప్రచారం

12లో



ములుగులోని తంగేడు మైదానంలో రూపుదిద్దుకుంటున్న సభా వేదిక



# కాంగ్రెస్‌తో ఆగమే..

**ఆ పార్టీ వద్దు.. ఆ కష్టాలు వద్దు**

### రేవుకచ్చిన ఎవుసాన్ని ఖరాబు చేయద్దు

మధ్య పేజీలో

- మూడు గంటల కరెంటు ఏ మూలకూ సరిపోదు
- ధరణి వద్దంటున్న ఆ పార్టీని ఎవరూ నమ్మరు
- దళారుల రాజ్యం రానేవద్దు
- మునుపటి రోజులు చీకటి రోజులే
- స్పష్టం చేస్తున్న రైతులు, ప్రజలు
- అండగ ఉన్న బీఆర్ఎస్‌కే మద్దతంటూ జేజేలు

'కాంగ్రెస్ పాలనలో అరిగోస పడ్డం.. కరెంటు ఉండక, నీళ్లు పారక పొలాలు ఎండి ఏడ్చినం.. ఆరుగాలం కష్టం చేతికి రాక గుడ్లల్ల నీళ్లు గుడ్లల్లనే కుక్కుకున్నం. ఆ రోజులు తలుసుకుంటెనే భయమైతాంది.. అవి పీడదినాలు. మళ్ల ఆ రోజులు రావద్దని కోరుకుంటున్నం. బీఆర్ఎస్ పాలనలోనే ఎవుసం మంచిగైంది. రైతులకు ఏంకావాల్నో తెలిసిన కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉండుడు మా అదృష్టం.. ఆగంజేసే కాంగ్రెస్ వద్దు.. అండగ ఉన్న బీఆర్ఎస్‌కే మా మద్దతు' అని రైతులు, ప్రజలు ముక్తకంఠంతో చెబుతున్నారు. మూడు గంటల కరెంటు వ్యవసాయానికి ఏ మూలకూ సరిపోదని, 24గంటల కరెంటు ఉంటేనే ఏటైముకు నీళ్లు పెట్టాలన్నా వీలుగా ఉంటుందని స్పష్టం చేస్తున్నారు. ఇక ధరణిని లేకుండజేస్తామని అంటున్న కాంగ్రెస్‌ను ఎవరూ నమ్మరని, దళారుల రాజ్యం వస్తే చీకటి రోజులేనని ఘంటాపథంగా చెబుతున్నారు.

*- నమస్తే తెలంగాణ నెట్‌వర్క్, నవంబర్ 23*

12లో

# ఏజెన్సీని అభివృద్ధి చేసి చూపిస్తా

- నన్ను ఒక్కసారి ఆశీర్వదించి గెలిపించండి
- కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలే శ్రీరామరక్ష
- భద్రాచలం ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం వెంకట్రావు
- దుమ్ముగూడెం మండలంలో ప్రచారం



పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి తెల్లం వెంకట్రావు